కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత సాధ్యం

● కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్, మే 8 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో బుధవారం నిర్వహించిన మహిళా న్యాయ సమ్మేళనానికి దానం నాగేందర్, ఆల్ ఇండియా మహిళా అధ్యక్షురాలు అల్కాలంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే కాంగ్రెస్ ప్రతినెల రూ.2,500 అందజేస్తోందని గుర్తు చేశారు. రాజకీయంగా కూడా కాంగ్రెస్‌లోనే మహిళలకు తగిన ప్రాధాన్యం లభించిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, ఖైరతాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉషశ్రీ, సికింద్రాబాద్ మహిళా అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దానం నాగేందర్, ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అల్కాలంబ, తదితరులు


అడిక్‌మెట్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ అధ్యక్షుడు పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్

బీజేపీ, బీఆర్ఎస్ మాటలు నమ్మొద్దు

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్ఎస్ మాటలు నమ్మి ప్రజలు మోస పోకుండా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండి దానం నాగేందర్‌ను గెలిపించాలని సేవాదల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ ప్రజలను కోరారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లో దానం నాగేందర్‌కు మద్దతుగా డివిజన్ అధ్యక్షుడు తిరుమల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఐదు గ్యారంటీలను వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేలా కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్ గెలిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌కుమార్‌యాదవ్

బాగ్‌అంబర్‌పేటలో కాంగ్రెస్ నేతల ప్రచారం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేసిన గ్యారంటీల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్‌గౌడ్, నాయకులు సత్తి బాబుగౌడ్, వెంకటేష్, రాజేశ్వర్‌రావు, సుధాకర్, కిషోర్, శివ, సందీప్‌గౌడ్, మహేందర్, కిరణ్, భరత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దానంను గెలిపించాలి: అరవింద్‌కుమార్

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి 300 ఓట్లు పడేలా కృషి చేసి దానం నాగేందర్‌ను గెలిపించాల్సిన బాధ్యత బూత్ కమిటీ సభ్యులపై ఉందని నియోజకవర్గం ఇన్‌చార్జి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఐదు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని వాటిని ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి విధంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరాలని ఆయన సూచించారు. ఈ నెల 13న జరిగే ఓటింగ్‌కు ప్రజలను అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనే విధంగా చూడాలని ఆయన సూచించారు. సమావేశంలో నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నేతలు పెండం శ్రీనివాస్‌యాదవ్, కృష్ణాగౌడ్, పోతరాజు భాస్కర్, లక్ష్మణ్, అంజియాదవ్, తదితరులు పాల్గొన్నారు.


బాగ్‌అంబర్‌పేటలో ప్రచారం చేస్తున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు

పద్మారావుగౌడ్ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలి

● మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బంజారాహిల్స్, మే 8 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సబ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఖైరతాబాద్ నియోకవర్గంలో ఎన్నికల ప్రచార తీరుపై అభ్యర్థి పద్మారావుగౌడ్, మాజీ మంత్రి తలసానితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. అన్ని సర్వేల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ముందంజలో ఉన్నాడని తేలిందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ముషీరాబాద్, మే 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోయిందని, బీజేపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు పద్మారావు గౌడ్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారని. బుధవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని తాళ్ళబస్తీ, ఎస్‌బీఐ కాలనీ తదితర ప్రాంతాల్లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో డమ్మీ ఈవీఎం ప్యాడ్‌లతో ప్రచారం చేశారు. భోలక్‌పూర్‌లోని ఇందిరానగర్, మహాత్మానగర్, రంగానగర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు.


తాళ్లబస్తీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 8(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గెలుపు తథ్యమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్‌లోని వైజంక్షన్, ఆంధ్రాకేఫ్, ప్రియా అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో పార్టీ యువ నేత ముఠా జైసింహ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడారపు రాకేష్‌కుమార్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి ఉంటాయన్నారు.


అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్

రాంనగర్ చౌరస్తాలో అన్నదానం

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకుని బుధవారం రాంనగర్ చౌరస్తాలో అన్నదానం చేశారు. ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.


ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ

రిజర్వేషన్లపై కాంగ్రెస్ నేతల దుష్ప్రచారం

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు బీజేపీ ఎత్తివేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తు పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రయత్నిస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం జెమిని కాలనీలో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ అధ్యక్షతన నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గోవింద్ నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక కమిటీని వేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో మాదిగలందరూ బీజేపీకి మద్దతు ఇచ్చి సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి

ఇండియా కూటమికి సంపూర్ణ మద్దతు

● జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

బర్కత్‌పుర, మే 8 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తెలిపారు. కాంగ్రెస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని అందుకే బీసీలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను వ్యతిరేకించే బీజేపీకి బీసీల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీకి ఎంపీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు గాంధీ నారాయణ, మున్నూరుకాపు కార్యదర్శి జ్వల సత్యనారాయణ, నాయకులు మహేంద్ర బాబు, వెంకటరమణ, రాజేష్‌యాదవ్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పద్మాకమలాకర్ తదితరులు

లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా పద్మ

చిక్కడపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): లయన్స్ ఇంటర్నేషనల్ క్వెస్ట్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా ప్రముఖ సైకాలజిస్ట్ డా. పద్మాకమలాకర్ నియమితులయ్యారు. సికింద్రాబాద్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ క్యారెక్టర్ ఎడ్యుకేషన్, పాజిటివ్ బిహేవియర్, సోషల్ ఎమోషనల్ లెర్నింగ్, అధ్యయనా సామర్థ్యాలు, సేవాతత్వం, నైపుణ్యవృద్ధి, యువత సాధికారితకు మద్దతు ఇస్తూ వారిని విలక్షణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో క్వెస్ట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పద్మాకమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో టీచర్లకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. టీచర్ల ద్వారా పిల్లలను విలక్షణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కార్యక్రమం జరుగుతుందన్నారు. సునీల్‌కుమార్, రేణుక, గోవిందరాజు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని విమర్శించడం అర్థరహితం

● డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు


మాట్లాడుతున్న గౌతమ్‌రావు

బర్కత్‌పుర, మే 8 (ఆంధ్రజ్యోతి): ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్. ఎన్. గౌతమ్‌రావు ఆరోపించారు. అంబర్‌పేట రోడ్ షోలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకోకుండా విమర్శించడం అర్థరహితమని ఆరోపించారు. బుధవారం బర్కత్‌పురలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా బీజేపీకి అనుకూలంగా ఉండడంతో ఓటమిని తట్టుకోలేకనే కిషన్‌రెడ్డిపై బురద జల్లుతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మధ్య తేడా ఏమి లేదన్నారు. అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు కేసీఆర్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని ఈ వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. కిషన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు.

కిషన్‌రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు: బీజేపీ

చిక్కడపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వీఎస్టీ రాజు, గాదె శ్రీనివాస్ అన్నారు. బుధవారం గాంధీనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీజేపీ కరపత్రాలు పంచిపెట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రత్నసాయిచంద్, మహమూద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న గాదె శ్రీనివాస్, వీఎస్టీ రాజు

కిషన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారం

కవాడిగూడ, మే 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని బీమా మైదాన్, పీఎస్ చారిగల్లీలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీఎస్ చారి, 65 బూత్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు శంకర్‌తో పాటు పలువురు ఇంటింటికి వెళ్లి బీజేపీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో బీజేపీ గెలుపుతోపాటు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి మోదీ మూడో సారి ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కిషన్‌రెడ్డి విజయం ఖాయం: కార్పొరేటర్ సుప్రియ

ముషీరాబాద్, మే 8 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల మద్దతుతో సికింద్రాబాద్‌లో లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ముషీరాబాద్‌లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ కమలం గుర్తుకు ఓటు వేసి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

అపార్ట్‌మెంట్‌లలో కావ్యకిషన్‌రెడ్డి ప్రచారం

చిక్కడపల్లి, మే 8(ఆంధ్రజ్యోతి): కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి బుధవారం గాంధీనగర్ డివిజన్‌లోని పలు అపార్ట్‌మెంట్స్‌లో గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్‌తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీనగర్ జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె అపార్ట్‌మెంట్‌వాసులను కలిసి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కిషన్‌రెడ్డిని భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, బూత్ కో ఆర్డినేటర్లు, అధ్యక్షులు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


అపార్ట్‌మెంట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కావ్యకిషన్‌రెడ్డి

ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి: యోగేష్ ప్రభు

అంబర్‌పేట, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గీతా ఫౌండేషన్ సభ్యులు బీజేపీకి ఓటు వేసి ఎన్నికల్లో గెలిపించాలని గీతా ఫౌండేషన్ చైర్మన్ బైలూరి యోగేష్ ప్రభు కోరారు. బుధవారం అంబర్‌పేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం మరోక సారి మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు.


ముషీరాబాద్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్


విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్న గాంధీనగర్ విద్యుత్ సిబ్బంది

వర్షంతో ఆగిపోయిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

చిక్కడపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. గాంధీనగర్ విద్యుత్ సెక్షన్ కార్యాలయం సిబ్బంది బుధవారం ఉదయం సెక్షన్ పరిధిలోని గాంధీనగర్, జవహర్‌నగర్ తదితర ప్రాంతాల్లో నాలుగు చెట్లు పడిపోగా తెగిపోయిన వైర్లను సరిచేసి కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. ఏఈ సుధామ పర్యవేక్షణలో సిబ్బంది షాహెద్ తదితరులు బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.


పురస్కారం ప్రదానం చేస్తున్న ఇనాక్, జనార్దనమూర్తి

సాంస్కృతికరంగ ఆప్తుడు సుబ్బారావు

చిక్కడపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎందరో ఔత్సాహికులు, కళాకారులకు త్యాగరాయగానసభ వేదిక అందించి ప్రోత్సహించిన కళాసుబ్బారావు సాంస్కృతికరంగ ఆప్తుడు అని శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గానసభ ఆధ్వర్యంలో గానసభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు జయంతి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఇనాక్ పాల్గొని రంగస్థల ప్రముఖులు తుర్లపాటి రామ చంద్రరావుకు కళా సుబ్బారావు స్మారక నాటక పురస్కారం బహూకరించి మాట్లాడుతూ సుబ్బారావు గానసభ వ్యవస్థీకరణలో ప్రధాన పాత్ర పోషించి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగా వివిధ కళాప్రక్రియలకు, కళాకారులకు తనవంతు సహకారం అందించారన్నారు. ఆయన సామాజిక కార్యకర్తగా, వ్యాపారవేత్తగానూ జంటనగరాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. సినీనిర్మాత రామసత్యనారాయణ, సమాజసేవకులు పీఎస్ఆర్ మూర్తి, గుడిబండి వెంకటరెడ్డి సుబ్బారావు సేవలు విశదీకరించారు.

టీపీసీసీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా రాజేంద్రప్రసాద్‌గౌడ్


రాజేంద్ర ప్రసాద్

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్‌సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా ముషీరాబాద్‌నియోజకవర్గం బాగ్‌లింగంపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది పేరేపల్లి రాజేంద్ర ప్రసాద్‌గౌడ్ నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ బుధవారం ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున పేద ప్రజలకు న్యాయ సేవలను ఉచితంగా అందిచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, లీగల్ సెల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రత్యేక స్ట్రీట్ వెండర్స్ జోన్ ఏర్పాటు చేయాలి

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ పరిధిలో గుర్తించిన లక్ష అరవై అయిదు వేల స్ట్రీట్ వెండర్స్ వ్యాపారం కోసం ప్రత్యేక స్ట్రీట్ వెండర్స్ జోన్ ఏర్పాటు చేయాలని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా (నాస్వీ) అధ్యక్షుడు జేమ్స్‌జాన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాంనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో యూపీఏ ప్రభుత్వం స్ట్రీట్ వెండర్స్ చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. దీని ప్రకారం స్ట్రీట్ వెండర్స్‌ను గుర్తించి ఐడీ కార్డులను మంజూరు చేయాల్సి ఉందన్నారు. నగరంలో పలుచోట్ల ప్రత్యేక స్ట్రీట్ వెండర్స్ జోన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీధి వ్యాపారులపై పోలీసుల వేధింపులను అరికట్టాలన్నారు. సమావేశంలో నాయకులు అరవింద్, రమేష్‌యాదవ్, శ్రీనివాస్, జగన్నాథ్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



బర్కత్‌పుర, మే 8 (ఆంధ్రజ్యోతి): పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బుద్వేల్ - ఉందానగర్ రైల్వే స్టేషన్ల నడుమ 35 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని యువకుడు పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన రైలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సమాచారం తెలిసిన వారు కాచిగూడ రైల్వే పీఎస్ 8712658584 ఫోన్ నెంబర్ సమాచారం అందించాలని సీఐ కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఫిరోజ్‌ఖాన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు

కాంగ్రెస్‌తోనే మైనారిటీలకు రక్షణ


● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఫిరోజ్‌ఖాన్

రాంనగర్, మే 8 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశంలోని ముస్లిం మైనార్టీలు, ఎస్సీ ఎస్టీ బీసీలకు రక్షణ ఉంటుందని లేని పక్షంలో ప్రస్తుతం ఉన్న హక్కులకు ప్రమాదం ఉందని టీపీసీసీ రాష్ట్ర నాయకులు నాంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఫిరోజ్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో నాంపల్లి నియోజకవర్గంకు చెందిన ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు సికింద్రాబాద్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకట గోవింద్‌రావు, సీనియర్ నాయకులు ముంజగళ్ల విజయ్‌కుమార్, మచ్చ విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఫిరోజ్‌ఖాన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ ప్రధాని మోదీ మరోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చడంతో పాటు ముస్లిం మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆరోపించారు. ముస్లింలు అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి సికింద్రాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్, సంతోష్, నాగరాజు. రఘు, యాకమ్మ, యూసుఫ్, యాకుబ్‌తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.


వైజంక్షన్ వద్ద జరుగుతున్న మూడు పార్టీల ప్రచారం

వై జంక్షన్‌వద్ద మూడు పార్టీల ప్రచారం

చిక్కడపల్లి, మే 8 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ వైజంక్షన్ వద్ద బుధవారం మూడు ప్రధాన పార్టీల కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మూడు కూడా ఇక్కడే కార్యక్రమాలు ప్రారంభించడంతో ఇదేంటి మూడు పార్టీలు ఒకేచోట ప్రచార కార్యక్రమాలు జరుపుతున్నాయని పలువురు చర్చించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు అభిషేక్, కెన్నడీ రాజు, గుర్రం శంకర్ ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్దే ప్రచారం ప్రారంభించారు. అక్కడే బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభమైంది. ఇదే ప్రాంతంలో బీజేపీ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లకు ఏర్పాట్లు చేస్తున్నారు. వై జంక్షన్‌వద్దే మూడు పార్టీల జెండాలు ఒకేచోట కనిపించడంతో పలువురిని ఆకర్షించింది. తర్వాత కాంగ్రెస్ వారు ఆంధ్రాకేఫ్‌వైపు ప్రచారానికి వెళ్లగా బీఆర్ఎస్ వారు హెబ్రోన్ చర్చివైపు ప్రచారం చేసుకుంటూ వెళ్లిపోయారు.


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు

ఓటును నిర్భయంగా వేయాలి: ఇన్‌స్పెక్టర్

చిక్కడపల్లి, మే 8(ఆంధ్రజ్యోతి): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును నిర్భయంగా వేయాలని ఎలాంటి భయం లేకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటింగ్‌లో పాల్గొనాలని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ప్రజలకు సూచించారు. చిక్కడపల్లి పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బెటాలియన్ బృందాలు బుధవారం సాయంత్రం స్టేషన్ పరిధిలోని పలు కీలకప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ముఖ్యంగా బాగ్‌లింగంపల్లిమాస్ ప్రాంతాలైన పాలమూరుబస్తీ, సూర్యానగర్, ఈడబ్ల్యుఎస్ క్వార్టర్స్, సంజయ్‌నగర్, నెహ్రూనగర్, లంబాడితండా తదితర ప్రాంతాల్లో బృందాలు ఈ ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్నాయి. ఇన్‌స్పెక్టర్ సీతయ్యతోపాటు ఎస్ఐలు అభిలాష్, శశిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ముషీరాబాద్ పీఎస్ పరిధిలో సీఐ నిరంజన్ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్‌తోపాటు పోలీసులు బుధవారం రాత్రి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.